www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 సోమవారం

# వెలుతురు

రంగారెడ్డి। 22, జనవరి 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 243, పేజీలు: 12, వెల: రూ.5/-




# శ్రీరామ జయం..

- అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ నేడే
- మధ్యాహ్నం 12.30కు అభిజిత్ లగ్నంలో ముహూర్తం
- ముందుగా 56 రకాల భోగ్ ప్రసాదం నివేదన
- 70 ఏళ్ల తర్వాత నూతన మందిరంలోకి రామ్ లల్లా
- హనుమ, సోదరులు లక్ష్మణ, భరత, శత్రుఘ్నులూ..
- కొత్త విగ్రహం ముందే పాత విగ్రహాల ప్రతిష్ఠ
- తొలిగా మోదీకి.. రేపటి నుంచి ప్రజలకు దర్శనం
- ఆధ్యాత్మిక శోభతో అయోధ్య నగరం కళకళ
- ఉదయం ఆలయ ప్రాంగణంలో సంగీత విభావరి
- ఏపీ ఘటం, కర్ణాటక వీణా నాదం, తమిళనాడు నుంచి నాదస్వరం, మృదంగ విద్వాంసులు
- నేడు 10 లక్షల దివ్వెల వెలుగుల్లో అయోధ్య



- మొదటి అంతస్తులో రామ్‌దర్బార్.. అందులో రాజారాం, సీత.. ఏడాది చివరికల్లా మొత్తం పూర్తి

**అయోధ్య, జనవరి 21,(వెలుతురు):** బాల రాముడి నేత్రోన్మీలనాన్ని తిలకించి పులకించే క్షణాలు దగ్గరికొచ్చేశాయి! మరపురాని ఈ వేడుకలను కనులారా వీక్షించేందుకు.. సంబరాల్లో ప్రత్యక్షంగా పాలుపంచుకుని ఆ జ్ఞాపకాలను మనసుపొరల్లో దాచుకునేందుకు.. దేశం నలుమూలల నుంచి తరలి వస్తున్న భక్తులతో అయోధ్యాపుర వీధులన్నీ నిండిపోయాయి! లౌడ్ స్పీకర్లలో వినిపించే రాముడి పాటలతో.. రామయ్య భజనలతో మారుమోగుతున్నాయి!! రెపరెపలాడుతూ ఎగిరే రామ ధ్వజాలతో.. రామనామ సంకీర్తన చేసే సాధుసంతులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ సందడి నడుమ.. సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు అభిజిత్ లగ్నంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం మొదలు కానుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమంలో పాల్గొని రాముడి విగ్రహం కళ్లకు కట్టిన పుసుపు వస్త్రాన్ని తొలగించి (నేత్రోన్మీలనం అనంతరం) తొలి దర్శనం చేసుకుంటారు. ఆ తర్వాత స్వామివారికి హారతి ఇస్తారు. మంగళవారం నుంచి భక్తులకు బాలరాముడి దర్శన భాగ్యం కలగనుంది. కాగా.. ప్రాణ ప్రతిష్ఠ అనంతరం రామ్‌లల్లాకు ముందుగా నివేదించే 56 రకాల భోగ్ ప్రసాదం ఇప్పటికే లఖ్‌నవూ నుంచి అయోధ్యకు చేరుకుంది.



## 50 వాయిద్యాలతో మంగళ ధ్వనులు

రామమందిరం ప్రతిష్ఠా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో దాదాపు 2గంటల పాటు మంగళ ధ్వనులు ప్రతిధ్వనించనున్నాయి. దీనికోసం భారతీయ సంప్రదాయానికి చెందిన ఘటం (ఏపీ), మృదంగం, నాదస్వరం (తమిళనాడు), వీణ (కర్ణాటక) తదితర 50 రకాల సంప్రదాయ సంగీత వాయిద్యాలను సిద్ధం చేశారు. 22న ఉదయం 10గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది.

## కొత్త ఆలయంలోకి రామ్‌లల్లా

దాదాపు 70 సంవత్సరాల పాటు ఒక గుడారానికి పరిమితమై అక్కడే పూజలందుకుంటున్న పాత రామ్ లల్లా... 21న రాత్రి శయన హారతి అనంతరం 22న సోమవారం కొత్త ఆలయంలో నిద్ర లేవనున్నారు. ఆదివారం రాత్రి హారతి తర్వాత పాత విగ్రహాన్ని నూతనంగా నిర్మించిన రామమందిరంలోకి తరలించారు. అలాగే లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు, స్వామి హనుమ విగ్రహాలను కొత్త ఆలయంలోకి తీసుకెళ్లారు. దశాబ్దాల అనంతరం ఈ నెల 20, 21వ తేదీల్లో పాత ఆలయం మూసి ఉండటంతో భక్తులకు వరుసగా రెండు రోజుల పాటు రామ్ లల్లా దర్శనం లభించలేదు. ఇప్పుడు వారందరికీ ఆయన కొత్త మందిరంలో దర్శన భాగ్యం కలిగించనున్నారు. కొత్తగా ప్రతిష్ఠించే బాల రాముడి విగ్రహం ముందు భాగంలోనే.. ఈ విగ్రహాలను కూడా ఉంచుతారు. రామ్‌లల్లా పాత విగ్రహం ఎత్తు కేవలం ఆరు అంగుళాలు మాత్రమే కాగా, మిగిలిన విగ్రహాలు అంతకంటే చిన్నవి. ఈ నేపథ్యంలోనే.. పెద్ద విగ్రహాన్ని తయారు చేయించాలని ట్రస్టు నిర్ణయించింది.



## కొండంరాజుపల్లిలో ఇంటింటికి రాముడి అక్షింతలు

**నంగునూర్ మండలం వెలుతురు జనవరి21:** నంగునూర్ మండలం కొండంరాజుపల్లి గ్రామంలో అయోధ్య పూజిత అక్షింతలు వైభవంగా నిర్వహించారు.అయోధ్య నుండి వచ్చిన శ్రీ రాముడి అక్షింతలు హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం అక్షింతల కలశంతో జైశ్రీరామ్ నినాదాలతో ర్యాలీ భక్తులు భజన పాటలతో ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను భక్తులకు పంపిణీ చేశారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి అక్షింతలను స్వీకరించారు. ఈకార్యక్రమం లో సర్పంచ్ నారోజు విజయలక్ష్మి బ్రహ్మచారి వడితం పరుశరాములు కర్రే పరుశరాములు పురోహితులు నా రోజు సురేష్ చారి వెంకటేశ్వర్లు వడితం కిరణ్ కుమార్ శ్రీనివాస్ తిరుపతి విష్ణు ఇస్కిల్లా అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్టీ సెల్ చైర్మన్ రాథోడ్ వినోద్ కుమార్‌కు ఘన సన్మానం

**జహీరాబాద్, 21 జనవరి, వెలుతురు :** ఇటీవల నూతనంగా కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ కోహీర్ మండల ఎస్టీ సెల్ చైర్మన్ గా నియమితుడైనా రాథోడ్ వినోద్ కుమార్ కు శనివారం సాయంత్రం పిచేర్యాగడి (ఎ) పాత తాండలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, మరియు మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికీ తప్పకుండ భవిష్యత్తు ఉంటుం



దన్నారు. అదేవిదంగా మండలంలో వున్నా ఆదివాసీ, గిరిజన సమస్యలు పరిష్కారం కోసం తను పని చేయాలనీ సూచించారు. మున్ముందు మరిన్నో పదవులు పొందే విధంగా పార్టీ కోసం అహర్నిషాలు కృషి చేయాలనీ ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలో వున్నా అన్ని తాండల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాండ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలండర్ అవిష్కరణ

**జహీరాబాద్, 21 జనవరి, వెలుతురు:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పరిధిలోని హమాలీ కాలనిలోని పెద్దమ్మ మందిరం ఆవ రణలో ముదిరాజ్ బందు మిత్రుల అధ్వర్యంలో ముద్రించిన ముదిరాజ్ సంఘం నూతన సంవత్సరం 2024 క్యాలండర్ ను ఆదివారం



అవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో లింగమయ్య, ప్రభాకర్, అశోక్, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ లైసెన్సింగ్ బోర్డ్ మెంబర్ నేమాల బెనర్జీకి సన్మానం

### బాలాపూర్ మండల కమిటీ డైరీ క్యాలండర్ ఆవిష్కరణ

**హైదరాబాద్ వెలుతురు జనవరి 21:** తెలంగాణ బి గ్రేడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం అశోక కాన్ఫరెన్స్ హాల్ నందు. తెలంగాణ లైసెన్సింగ్ బోర్డు మెంబర్ గా ఎన్నికైన సందర్భంగా. నేమాల బెనర్జీ గారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. తెలంగాణ కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల పైన. కాంట్రాక్టర్‌లకు సకాలంలో బిల్లు వచ్చే విధానం పైన.డబ్ల్యూ ఆర్ వన్.డబ్ల్యూ ఆర్ టు. తెలంగాణ వ్యాప్తంగా ఇంప్లిమెంటన్ చేయాలని. ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. ఈ డబ్ల్యూ ఆర్ వన్ డబ్ల్యూ ఆర్ టు ఇది తెలంగాణలో. కొన్ని జిల్లాల్లో పరిమితమై ఉన్నది కావున. తెలంగాణ వ్యాప్తంగా. ఇంప్లిమెంటేషన్





చేయాలని. తెలంగాణ బీ గ్రేడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క యాదగిరి అన్నారు. బిగ్రేడు కాంట్రాక్టర్ వల్ల ఎటువంటి లబ్ధి చేకూర్చలేదు కావున. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా. దీనిని ఇంప్లిమెంటేషన్ చేయాలని తెలంగాణ బి గ్రేడ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ వాళ్లు డిమాండ్ చేశారు. అదేవిధంగా బాలాపూర్ మండల కమిటీ నూతనంగా ఏర్పడిన సందర్భంగా. ఈ డిమాండ్ చేయడం జరిగింది. దానితోపాటు బాలాపూర్ మండల కమిటీ. నూతనంగా డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించబడ్డది. ఈ కార్యక్రమంలో. తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు మెంబర్ నేమాల బెనర్జీ. రాష్ట్ర అధ్యక్షుడు నక్క యాదగిరి. రఘు. సయ్యద్ భాషా భాయ్. మల్లేష్ యాదవ్. ఉదయ భాస్కర్. కొండ బాల్ రెడ్డి .ఆర్. శ్రీనివాస్. పొదిల గోవర్ధన్ కాశి నాయుడు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్గోల్ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**జహీరాబాద్, 21 జనవరి, వెలుతురు:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిధిలోని అల్గోల్ మైనారిటీ బాలుర పాఠశాల మరియు కళాశాల 5వ తరగతి మరియు 6,7,8 తరగతుల్లో మైనార్టీ బ్యాక్‌లాగ్ ఖాళీల కోసం వచ్చే విద్యా సంవత్సరానికి (2024-2025) దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. అదేవిధంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల అడ్మిషన్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. అల్గోల్ మైనారిటీ బాలుర కాలేజ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అర్హత పరీక్ష మరియు ఇంటర్వ్యూ ద్వారా NEET & NDA కోర్సులలో ప్రవేశానికి విద్యార్థులను ఎంపిక చేస్తుంది. 5వ తరగతిలో మైనారిటీ సీట్లు-51, క్రిస్టియన్-5, జైన్, పార్సీ, బౌద్ధ మరియు సిక్కు-4 సీట్లు మరియు మైనార్టీ యేతర విద్యార్థులకు మొత్తం-20 సీట్లు ఉన్నాయని ఇందులో (BC-10,SC-05,ST-03,OC-02) ఉన్నాయి. ఈ అడ్మిషన్ కోసం ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి 6 లోపు (www.tmreis.telangana.gov.in) లేదా TMREIS మొబైల్ యాప్ ద్వారా లేదా నేరుగా పాఠశాల లేదా కళాశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్స్ జె. రాములు, కె. ఎస్. జమీల్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం మీరు నేరుగా పాఠశాల మరియు కళాశాలను సంప్రదించవచ్చు అని తెలిపారు.

మరింత సమాచారం కోసం క్రింది నంబర్లను సంప్రదించండి: 7013109493, 9398594852, 9160203558, 9573574777, 7893428976, 8897350937, 9121036974, 9885774573.

# మహిళా సాధికారతే మా అగ్ర ప్రాధాన్యం

**ఈ దిశగా అనేక పథకాలను ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వంబీ**

**ఉజ్వల.. ప్రధానమంత్రి జన్-ధన్ యోజన (పిఎంజెడివై).. ముద్ర యోజన.. స్వచ్ఛ భారత్ అభియాన్.. సైనిక పాఠశాలల్లో రిజర్వేషన్ వంటి పథకాల ద్వారా వారికి మరింత నిర్ణయాత్మకత.. మరిన్నో అవకాశాల లభ్యతబీ**

**ఆర్టికల్ 370 రద్దుతో జమ్ముకశ్మీర్ మహిళలకు సమాన హక్కులు: శ్రీ జి.కిషన్ రెడ్డి**

**హైదరాబాద్‌లో 'జాతీయ మహిళా నైపుణ్య శిక్షణ సంస్థ' (ఎన్‌ఎస్‌టిఐ-డబ్ల్యు)**

**కేంద్ర మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభోత్సవం**

**హైదరాబాద్ వెలుతురు 2024 జనవరి 21:** కేంద్ర మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ఇవాళ హైదరాబాద్‌లోని విద్యా నగర్‌లో 'జాతీయ మహిళా నైపుణ్య శిక్షణ సంస్థ' (ఎన్‌ఎస్‌టిఐ-డబ్ల్యు)ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ- "ఈ రోజు శనివారం రోజున జాతీయ మహిళా నైపుణ్య శిక్షణ సంస్థ (ఎన్‌ఎస్‌టిఐ-డబ్ల్యు)ను ప్రారంభించడం నాకెంతో సంతోషం కలిగించింది. మన గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ చేపడుతున్న ప్రతి కార్యక్రమం భారత యువశక్తిని బలోపేతం చేయడంతతోపాటు 2047 నాటికి వికసిత భారత్ రూపకల్పన స్వప్నం సాకారం దిశగా ముందడుగుకు దోహదం చేస్తున్నాయి" అన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి మహిళా సాధికారతే అగ్ర ప్రాధాన్యమని ఆయన చెప్పారు. ఈ దిశగా ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతోందని గుర్తుచేశారు. ఈ మేరకు "బేటీ బచావో-బేటీ పఢా (బిబిబిపి), ఉజ్వల, ప్రధానమంత్రి జన్-ధన్ యోజన (పిఎంజెడివై), ముద్ర యోజన, స్వచ్ఛ భారత్ అభియాన్, సైనిక పాఠశాలల్లో రిజర్వేషన్" వంటి పథకాలు, కార్యక్రమాలతో వారి నిర్ణయాత్మకత బలోపేతం కావడమే కాకుండా, వారికి మరిన్ని అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. అలాగే ఆర్టికల్ 370 రద్దుతో జమ్ముకశ్మీర్ మహిళలకు సమాన హక్కులపై భరోసా లభించిందని గుర్తుచేశారు. అంతేకాకుండా ముమ్మరు తలాఖ్



నిషేధ చట్టం కూడా మహిళా సాధికారతకు దోహదం చేసిందని మంత్రి వివరించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి-వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖలో డైరెక్టర్ జనరల్ (శిక్షణ విభాగం) శ్రీమతి త్రిషాల్‌జిత్ సేఠీ మాట్లాడుతూ- హైదరాబాద్‌లో ప్రారంభించిన 'ఎన్‌ఎస్‌టిఐ-డబ్ల్యు' ద్వారా నైపుణ్యాంతరం తగ్గుతుందన్నారు. అదేవిధంగా నాణ్యమైన వృత్తి శిక్షణ ద్వారా మహిళల సాధికారత కల్పించేందుకు ఉద్దేశించిన అభినందనీయ చర్యగా దీన్ని పేర్కొన్నారు. ముఖ్యంగా నిపుణ శ్రామికశక్తి, బోధకుల కొరతను పరిష్కరించడం లక్ష్యంగా ఈ సంస్థ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. వివిధ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ సంస్థ మహిళల సాధికారతకు గణనీయంగా తోడ్పడుతుందని చెప్పారు. మహిళా శిక్షణ-సాధికారత తమ ప్రాథమ్యాలని, శ్రామికశక్తిలో మహిళా భాగస్వామ్యం పెరగడం దేశ ఆర్థికవృద్ధికి దోహదం చేస్తుందని విశ్వసిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

కార్యక్రమంలో 'ఎన్‌ఎస్‌టిఐ-డబ్ల్యు' ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ కె.శ్రీనివాసరావు ఈ సంస్థ కార్యకలాపాలు, కోర్సుల గురించి వివరించారు. ఉపాధి అవకాశాల సృష్టికి, నైపుణ్యం మెరుగుకు ఉద్దేశించిన వివిధ కోర్సుల కోసం ఈ సంస్థలో నమోదు చేసుకోవాలని నిరుద్యోగ యువతకు ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో మహిళా సాధకురాలు, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్, సామాజిక కార్యకర్త డాక్టర్ సునీత కృష్ణన్, విరించి హాస్పిటల్స్ చైర్‌పర్సన్ శ్రీమతి కొంపెల్ల మాధవీ లత, 'ఐఎంసి' చైర్మన్-డైరెక్టర్ ఆఫ్ డైనమిక్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీ జి.ఆర్.సూర్య రాజ్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ.జి.కిషన్ రెడ్డి ఇదే ఇన్‌స్టిట్యూట్‌లో ఐఓటి (స్మార్ట్ అగ్రికల్చర్) ఫార్మ్ ఆటోమేషన్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఇది సాంకేతికత, వ్యవసాయాల సమ్మేళనంతో సుస్థిర వ్యవసాయ విధానాలకు దోహదం చేసే అత్యాధునిక వ్యవసాయ పద్ధతుల పరిణామాలకు విద్యార్థులను సిద్ధం చేయడం దీని లక్ష్యం. అనంతరం 'ఎన్‌ఎస్‌టిఐ-డబ్ల్యు'లోని వివిధ విభాగాలను ఆయన సందర్శించి ఇక్కడ లభించే శిక్షణ సౌకర్యాలను పరిశీలించారు.

### 'ఎన్‌ఎస్‌టిఐ-డబ్ల్యు' వివరాలు:

హైదరాబాద్ నగరంలో ఏర్పాటైన 'ఎన్‌ఎస్‌టిఐ-డబ్ల్యు' ప్రాంగణాన్ని రూ.19,95,90,000/- వ్యయంతో నిర్మించారు. ఇందులో పరిపాలన-విద్యా భవనం 4777.4 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మితమైంది. ఈ సౌధంలో ఒక గ్రౌండ్ ఫ్లోర్, రెండు అదనపు అంతస్తులు ఉంటాయి. ఈ ప్రాంగణంలో శిక్షణార్థి యువతుల కోసం ఇద్దరికి ఒకటి వంతున 46 గదులతో హాస్టల్ వసతి కూడా ఉంది.

### ఈ సంస్థలో లభ్యమయ్యే కోర్సులు:

'ఎన్‌ఎస్‌టిఐ-డబ్ల్యు'లో క్రాఫ్ట్స్‌మెన్ ట్రైనింగ్ స్కీమ్ (సిటిఎస్), క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్స్ ట్రైనింగ్ స్కీమ్ (సిఐటిఎస్) కింద ఫ్యాషన్ డిజైనింగ్-టెక్నాలజీ, కాస్మోటాలజీ, ఆర్కిటెక్చరల్ డ్రాఫ్ట్స్‌మన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (సపోర్ట్ ఎగ్జిక్యూటివ్), ఐఓటి (అత్యాధునిక వ్యవసాయం) వంటి వృత్తి విద్యలలో దీర్ఘకాలిక కోర్సులు లభిస్తాయి. ఇక అధిక నైపుణ్యావసరాలుగల స్వల్పకాలిక కోర్సులలో ప్రొఫెషనల్ బ్యూటీ థెరపీ, కట్టింగ్-టైలరింగ్, డ్రాఫ్టింగ్, కట్టింగ్, స్టిచింగ్-ఫినిషింగ్ ఆఫ్ డ్రెసెస్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి), ఆటోకాడ్, 3డి రెవిట్ వంటివి ఉన్నాయి.

ఏటా 2,500 మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం ఈ సంస్థ లక్ష్యం. కాగా, ప్రస్తుతం 480 మంది దీర్ఘకాలిక కోర్సుల్లో, మరో 2,000 మంది వివిధ స్వల్పకాలిక కోర్సులలో ప్రవేశం పొందారు. మరోవైపు క్రాఫ్ట్స్‌మెన్ ట్రైనింగ్ స్కీమ్ (సిటిఎస్), క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్స్ ట్రైనింగ్ స్కీమ్ (సిఐటిఎస్) కోర్సుల కింద 120 మంది దీర్ఘకాలిక వృత్తి నైపుణ్య శిక్షణ పొందుతున్నారు.

# " నేడు రాముడు , ఆయన జీవితం అవసరం"

**- డా. బ్రాహ్మణపల్లి జయరాములు**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 21:** అయోధ్యలో రామ మందిరం నిర్మితమై రామ విగ్రహ ప్రతిష్ట జరుగుతుంది. ఈ సందర్భంలో అందరి మనసుల్లో ఒక ప్రశ్న రావచ్చు. ఎప్పుడో త్రేతా యుగంలో జరిగిన ఇతివృత్తం ఉన్న రాముడు నేటి సమాజానికి అవసరమా ? అని తప్పక అవసరమే ఎందుకంటే కలియుగంలో మనం ఉన్నాం. నేడు సమాజాన్ని ప్రత్యక్షంగా చూస్తున్నాం నేటి సమాజంలో మానవీయ సంబం ధాలు మసకబారుతున్నాయి. భార్యాభర్తల బంధం తల్లిదండ్రులకు పిల్లలకు ఉండాల్సిన అనుబంధం, రాజ్యపాలన వ్యవహారాలు గురు శిష్య సంబంధం.. ఇలాంటి మానవ సంబంధాలు శిథిల మవుతున్నాయి. న్యాయం , ధర్మం , ప్రేమ , సత్సంబంధాల కోసం వెతుక్కోవలసి వస్తుంది .

ఇలాంటి స్థితిలో రాముడే సర్వమానవాళికి ఆదర్శప్రాయంగా నిలుస్తాడు. రాముడిని పూజించడం, గౌరవించడం ఒక పాలైతే , తక్కిన మూడు పాళ్ళు ఆయన సత్ప్రవర్తనను ఈ నాటి ప్రజలు అలవర్చుకుంటే, ఆ వ్యక్తులు సమాజం ఉన్న తత్త్వం పొందడమే గాక మనిషి మనిషిగా జీవిస్తూ మనీషిగా ఎదుగుతాడు.

శ్రీరాముడు సద్గుణాల రాసి. సత్యవచనుడు, దయామయుడు ,సహనశీలి, మృదుస్వభావి, ధైర్యశాలి, మహావీరుడు ,గంభీరుడు , వినయశీలి ,నిగ్రహం కలవాడు ,మాతృభక్తి, పితృభక్తి కలవాడు. ఏకపత్నీవ్రతుడు, సోదర ప్రేమ ఎలాఉండాలో ఆచరించి చూపాడు. మిత్రుల పట్ల వాత్సల్యం, శరణాగత వత్సలత్వం, కృతజ్ఞత కలవాడు. అన్నిటిని మించి ప్రజానురంజక పాలకుడు. క్షమాశీలి అందుకే

" లిరామో విగ్రహవాన్ ధర్మః సత్య ధర్మ పరా క్రమః "

" రాజా సర్వస్యలోకస్య, దేవానామివ వాసవః "

అని కీర్తించాడు వాల్మీకి. అది కూడా మారి చూడనే రాక్షసులతో చెప్పించాడు .

నేటి సామాజిక సందర్భంలో "తెలుగు భాషా చైతన్య సమితి " ఉడతా భక్తిగా శ్రీ రామ దివ్య వైభవం అనే కవితా సంకలనాన్ని వెలువరించింది . దీనిలోని కవితలన్నీ శ్రీరాముని గుణగణాలను విషద పరిచేవే! "సామాజిక ప్రయోజనం నెరవేర్చడానికి, సాహిత్యం దోహదం చేస్తుంది "అనే మాటను పి.బడేసాబ్, రామకృష్ణ చంద్రమౌళి మొదలైన మిత్రులు ఆధ్యాత్మిక చింతనలో, భాషా సేవలో, సామాజిక స్పృహతో ఎంతో సేవ చేస్తున్నారు .



" శ్రీరామ దివ్యవైభవం " అనే గ్రంధాన్ని ఆదివారం ( 21 - 01-2024 ) డాక్టర్ బి.జయరాములు గారిచే ఆవిష్కరింపజేసి , కేంద్ర మంత్రి గౌ. జి .కిషన్ రెడ్డి గారి ద్వారా మన ప్రధానమంత్రి గారికి అందజేయాలనే సత్సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని "తెలుగు భాషా చైతన్య సమితి "రూపొందించడం మనమంతా హర్షించదగిన విషయం. " రామాదివద్వర్తితవ్యం నరావణాదివత్ " రామునిలా ప్రవర్తించాలి కానీ, రావణునిలా ప్రవర్తించవద్దు అనే సందేశం ఇచ్చేది ఈ గ్రంథం.

# టిహెచ్ఆర్ క్రికెట్ ట్రోఫి ఫైనల్ మ్యాచ్‌లో ముండ్రాయి టీం విజయం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎడ్ల సోమిరెడ్డి రాష్ట్ర అయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు**

**యూత్ ఐకాన్ టిహెచ్ఆర్‌కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన నంగునూర్ మండల యువత**

**నంగునూర్ మండల వెలుతురు జనవరి21:** నంగునూర్ మండల కేంద్రంలో జరిగిన THR క్రికెట్ ట్రోపి ఫైనల్ మ్యాచ్లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ముండ్రాయి టీం 10.0ఓవర్లో 103/07 పరుగులు చేసింది టీంలో టాప్ స్కోరర్ సాయి చరణ్ 42 పరుగులు చేయడం జరిగింది. లక్ష్య చేదనలో NCC నంగునూర్ టీం 10.0ఓవర్లో 64/07 మాత్రమే చేసి 40 పరుగులతో ఓటమి చెందడం జరిగింది మ్యాన్ అఫ్ ది మ్యాచ్ సాయి చరణ్ ముండ్రాయి టీం మ్యాన్ అఫ్ ది సిరీస్ వి మహిపాల్ రెడ్డి ఈ





ఫైనల్ మ్యాచ్ కి అతిథిలుగా పాల్గొన్న రాష్ట్ర అయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి కో అప్షన్ యండి రహీమ్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటలను ప్రోత్సహించడంలో శ్రీ తన్నీరు హరీష్‌రావు ముందు ఉంటారు అనీ ఆటలోగెలుపు ఓటములు సహజం అనీ ఆలాగే ఫైనల్ మ్యాచ్ లో గెలిసిన విన్నర్ రన్నర్ జట్లకు మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట యంఎల్ఏ తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా అతి త్వరలో ట్రోఫి అందజేయడం జరుగుతుంది.


అన్నీవిధాలా టోర్న మెంట్‌కి సహకరించిన ఏంఎల్ఏ శ్రీ హరీష్ రావుకి ఆర్గనైజర్స్ ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరిగింది. గత పది రోజుల నుండి కష్టపడిన ఆర్గనైజర్స్‌కి ఎడ్ల సోమిరెడ్డి చేతుల మీదుగా మేమెంట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుబత్తిని రాము కోలా శ్రీధర్ గౌడ్ సంతోష్ రెడ్డి రేకులపల్లి వెంకట్ రెడ్డి రచ్చ సిద్దు దాసరి రమేష్ పల్లపు రాజు అనరాజు రాజు సంపత్ ముదిరాజ్ గోనేపల్లి శివ అనిల్ రెడ్డి చింటూ ఇమ్రాన్ బన్నీ భూపాల్ రెడ్డి, పోస్ట్ హరీష్ కోల వంశీ గౌడ్


## ఇరిగేషన్‌పై మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి సమీక్ష

**మునుగోడు వెలుతురు జనవరి 21:** మునుగోడు నియోజకవర్గం లోని ఇరిగేషన్ పైన యాదాద్రి భువనగిరి జిల్లా మరియు నల్గొండ జిల్లా ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు... యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మూసి పరివాహ



ప్రాంతంలో ఉన్న ధర్మారెడ్డి కాలువ, బునాది గాని కాలువ, పిలాయిపల్లి కాలువల సమస్యలు వాటి పరిష్కార మార్గాలపైన సుదీర్ఘంగా చర్చ జరిపారు. నల్గొండ జిల్లా పరిధిలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టులైన శివన్న గూడెం( చర్లగూడెం), కిష్ట రాంపల్లి ( లక్ష్మణపురం) ప్రాజెక్టుల పనులు ఎలా ఉన్నాయి. ఈ రెండు ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన భూనిర్వశితులకు సరైన పరిహారం అందిందా ఇంకా ఏమైనా పెండింగ్ ఉందా... ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించిన విషయాలపై సమగ్రంగా చర్చించారు... సమస్యల పరిష్కారానికి భూనిర్వాసితుల సమస్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.. ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ జిల్లా లకు చెందిన నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.





## చంద్రపురి కాలనీలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

**ఇంట్లో 8 లక్షల విలువైన వస్తువులు దగ్ధం..**

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్..**

**కరీంనగర్ వెలుతురు జనవరి 21:** కరీంనగర్ నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ తీగల గుట్ట పల్లి పరిధి చంద్రపురి కాలనీ లో ని యూబీఐ బ్యాంక్ మేనేజర్ శ్రీరామోజు చిరంజీవి నివాసంలో శనివారం రాత్రి షార్ట్‌సర్క్యూట్ కారణంగా భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో నివాసం ఉంటున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. అగ్ని ప్రమాదంలో ఇంట్లో హాల్ బాగం పూర్తిగా దహనమైంది. సోఫా సెట్‌తో పాటు ఇంటీరియర్, విలువైన వస్తువులు, ఏసీ, ఫ్రిడ్జ్, ఇతర విలువైన వస్తువులు పూర్తిగా కాలిపోయి దాదాపుగా 8 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధిత కుటుంబం తెలిపింది.

స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ చంద్రపురి కాలనీలోని షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి గురైన నివాసాన్ని సందర్శించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం....

**వెలుతురు న్యూస్, కల్వకుర్తి నియోజకవర్గం:** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మీసాల మైసమ్మ మృతి చెందిన విషయాన్ని తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తెలుసుకొని తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి 3000/- సహాయము అందజేశారు. మరియు తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ 2000/- రూపాయలు, యువ నాయకులు మీసాల మధు ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీసాల మధు,మోహన్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, పసుల మల్లేష్, తిరుమణి యాదయ్యగౌడ్, మీసాల మహేష్, తిరుమణి శేఖర్ గౌడ్ మైసయ్య, మహేష్ ,లక్ష్మయ్య, కాకి గోపాల్, మైసయ్య, పెంటయ్య, మల్లయ్య, కాకి జంగయ్య, శంకరయ్య, నరసింహ, నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది.

## చంద్రపురి కాలనీలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం..

### ఇంట్లో 8 లక్షల విలువైన వస్తువులు దగ్ధం..

### - బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్..



**కరీంనగర్, వెలుతురు జనవరి 21:** నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి పరిధి చంద్రపురి కాలనీలోని యూబీఐ బ్యాంక్ మేనేజర్ శ్రీరామోజు చిరంజీవి నివాసంలో శనివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో నివాసం ఉంటున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. అగ్ని ప్రమాదంలో ఇంట్లో హాల్ బాగం పూర్తిగా దహనమైంది. సోఫా సెట్ తో పాటు ఇంటీరియర్ ,విలువైన వస్తువులు, ఏసీ, ఫ్రిడ్జ్, ఇతర విలువైన వస్తువులు పూర్తిగా కాలిపోయి దాదాపుగా 8 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధిత కుటుంబం తెలిపింది. స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ చంద్రపురి కాలనీలోని షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి గురైన నివాసాన్ని సందర్శించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం..




**వెలుతురు న్యూస్ నారాయణపూర్:** నారాయణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1990-91 సంవత్సరానికి చెందిన ఎస్.ఎస్.సి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం చౌటుప్పల్ మండలం ఆందోల్ మైసమ్మ గుడి వద్ద సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. 33 ఏళ్ల తర్వాత కలుసుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని పలువురు పూర్వం విద్యార్థులు వ్యాఖ్యానించారు. 1990-91 సంవత్సరంలో చదువుకొని 34 ఏళ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకు న్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తిరిగి విద్యార్థు లుగా ప్రవర్తించారు. పరిచయ వేదిక,సన్మాన కార్యక్రమం నిర్వ హించారు. స్నేహానికి మించిన బంధం లేదన్నారు. అనంతరం పూర్వ విద్యార్థుల వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసు కున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గజవల్లి భాస్కర్,జక్కిడి జంగారెడ్డి, సాదు రవి, ఉప్పల ముత్యాలు,పందుల నరసింహ,చిలువేరు అంజయ్య, నెర్లకంటి పరమేష్,సూరపల్లి రవికుమార్,పందుల యాదగిరి, లక్ష్మీ నరసింహ చారి,నీళ్ల లింగస్వామి, రాపర్తి శ్రీనివాస్, భద్ర గోని శ్రీరాములు,నాతి లింగస్వామి,అయితరాజు యాదయ్య, ఎండి జావేద్,జ్యోతి,అనిత,అరుణ,జరీనా బేగం గోపమ్మ, శోభ, సత్యవతి, పద్మ పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# యువత క్రీడల్లో రాణించాలి

**యువతకు నగదు సహాయంతో**

**ప్రోత్సహించిన కాంగ్రెస్ నాయకుడు, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి**

**గన్నేరువరం, వెలుతురు, జనవరి 21:** మండలంలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్ గ్రామాల యువతకి క్రికెట్ కిట్టు కోసం తన వంతు సహాయంగా గ్రామానికి 10,000 రూపాయలు, చొప్పున రెండు గ్రామాల యువతకు 20,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణిస్తూ సమాజ సేవలో, గ్రామ అభివృద్ధిలో, గ్రామ సమస్యల పైన కూడా తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని, సన్మార్గంలో యువత నడిచినప్పుడే వారి కుటుంబం, గ్రామం బాగుంటుందన్నారు. యువత ఒక లక్ష్యాన్ని ఎంచుకొని, ఆ లక్ష్యం చేరుకునే విధంగా ప్రయత్నించాలన్నారు. రెండు గ్రామాల యువతను ప్రోత్సహిస్తూ పోటీలలో ముందు వరుసలో ఉండేలా రాణించాలని కోరారు



# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

**వెలుతురు న్యూస్ మద్దిరాల:** మద్దిరాల మండల కేంద్రంలో మోటార్ సైకిల్ మెకానిక్ వర్కర్ రవి. వయసు 20. వాటర్ సర్వీసింగ్ చేస్తుడగా విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే షాక్ కు గురయ్యాడని బంధువుల ఆరోపణ విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ వద్ద మరమ్మతులు చేస్తుండగా హై వోల్టేజ్ రావడంతో యువకుడు షాకు గురై అక్కడికక్కడే మృతి. యువకుడు చందుపట్ల గ్రామ నివాసి



# బాధిత కుటుంబానికి 5,000 ఆర్థిక సహాయం

**అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**


**వెలుతురు న్యూస్ నారాయణపూర్:** నారాయణపుర్ మండల కేంద్రానికి చెందిన రాపర్తి పెంటయ్య గౌడ్/భారతమ్మ ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం కావడం జరిగింది..ఇంట్లో ఉన్న ఫ్రిజ్,బీరువా పూర్తిగా నేలమట్టమైపోయాయి.మంటలు చెలరేగే సరికి ఇతర సామగ్రి కూడా కాలిపోయావి. ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి అనంతరం కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ఉప్పరగోని యాదయ్య, భూపని



బలరాం, ఉప్పల వెంకటేష్,ఉప్పల నాగరాజు, విడం సాయికిషోర్, రవీందర్, బల్గూరి శివ, సంగిశెట్టి తిరుమలేష్, దోర్నాల సత్యనారాయణ,కర్నాటి నవీన్, ఏలే సతీష్ రాపర్తి మురళి, తదితరాలు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరై, కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన వెంపటి లక్ష్మమ్మ ఇటీవల మరణించగా వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరా



మర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ గ్రామ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ,రాష్ట్ర నాయకులు రాచకొండ రవి,కొండ గిరి గౌడ్, కళాకారుడు పాశం రాము, నాయకులు రాసాల వెంకటేష్ సాగర్,బల్లెం రామస్వామి, ఏరోళ్ల లింగస్వామి,కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన బిడెకన్నలో క్రికెట్ పోటీలు

**జహీరాబాద్, 21 జనవరి, వెలుతురు :**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలంలోని బిడెకన్న గ్రామంలో బీపీఎల్ క్రికెట్ టోర్నీ ఆధ్వర్యంలో గత 10 రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం అట్టహాసంగా ముగిసింది. విన్నర్‌గా మామిడిగి టీమ్ గెలువగా రన్నర్‌గా బిడెకన్న టీమ్ నిల్చింది. ఈ సందర్భంగా బొల్లారం కౌన్సిలర్ రత్నం, జర్నలిస్ట్ రాయికోటి నర్సింలు ఈదులపల్లి రమేష్‌లు మాట్లాడుతూ ఆటల్లో ఓటమి చెందినంత మాత్రాన అధైర్య పడవద్దని సూచించారు.

ఓటమి గెలుపునకు నాంది అన్న విషయాన్ని క్రీడాకారులు గ్రహించాలని అన్నారు.




ఆసక్తి ఉన్న క్రీడాంశాల్లో క్రీడాకారుల తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే మంచి ఫలితాలను సాధించగలుగుతారని పేర్కొన్నారు. అనంతరం టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులు మధుకర్, చింటూ, బాలు, రాజు, చిన్న, నెల్సన్, వినోద్ టిల్లు, ప్రసాద్ లను అభినందించారు.

అంతకు ముందు క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకరించిన పెద్దలు ఎంపిపి దేవదాస్, సర్పంచ్ సంజీవ్, ఉప సర్పంచ్ జగన్న,చెన్నారెడ్డి, లక్ష్మీ నారాయణ, సీపీఎం చంద్రన్న, ప్రధానోపాధ్యాయులు వసంత్, మహబూబ్, సి ఎచ్ రవి, శ్రీనివాస్ రవి, అశోక్, నాగరాజు, తదితరుఆలు పాల్గొన్నారు.

# వీధి రౌడీ అవతారం ఎత్తిన మానువాడ గ్రామ సర్పంచ్ రామిడి శ్రీనివాస్

**- కట్టెలు, ఇనుప రాడ్లతో వీరంగం,**

**- గౌడ కులానికి చెందిన యువకుడిపై దాడి,**

**- కులం పేరుతో దూశిస్తూ, బూతులు తిట్టి, చంపేస్తానని బెదిరింపులు.**

**- అధికార బలంతో ప్రశ్నించిన వారి పై దాడులు.**

**బోయినిపెల్లి, వెలుతురు, జనవరి 21:** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపెల్లి మండలం మానువాడ గ్రామంలో వీరంగం సృష్టించిన సర్పంచ్ రామిడి శ్రీనివాస్, శనివారం అదే గ్రామనికి చెందిన కట్ట గోవర్ధన్ గౌడ్ పై ఇనుప రాడు తో దాడికి దిగాడు, గ్రామానికి చెందిన పలువురు అడ్డుకోవడం తో తృటిలో ప్రాణాపాయం తప్పింది. గతం లో గ్రామానికి చెందిన ఒక దలిత వ్యక్తి పై కూడ కులం పేరుతో దుశించి, దాడి చేసినా కేసు లో విచారణ ఎదుర్కొంటున్నాడు. గ్రామంలో అతడికి ఎదురే లేదు, ఇటీవలే అధికార పార్టీ లో చేరి తనకు పూర్తిగా ఎదురులేకుండా ప్రశ్నించిన వారి పై దాడులు చేస్తూ, కులాల పేరుతో అవమానిస్తూ, అక్రమాలకు పాల్పడుతున్నాడు, అధికార బలానికి, అక్రమంగా సంపాదించిన ధన బలం తోడై అడ్డొచ్చిన వారి పై భౌతిక దాడులకు దిగుతున్నాడు.

**సర్పంచ్ రామిడి శ్రీనివాస్ గుండాయిజాన్ని ఖండించిన పలువురు నాయకులు.**

. గౌడ కులాన్ని తీవ్రస్థాయిలో కించపరిచిన రామిడి శ్రీనివాస్ ను తక్షణమే పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేసి కఠిన శిక్ష వేసేంతవరకు గౌడ కుల సంఘానికి, కట్ట గోవర్ధన్ గౌడ్ కు అండగా ఉంటామని, జడ్పిటిసి కత్తెరపాక ఉమా కొండయ్య, ఎంపిటిసి ఐరెడ్డి గీతా మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ నాగయ్య, మార్కెట్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు కో ఆప్షన్ ఎంపిటిసి మహమ్మద్ అజ్జు, భీమనాథుల రమేష్, గుంటి శంకర్,



సుబ్బలక్ష్మి, రాజ్యం, శ్రీనివాస్ రెడ్డి, కన్నం సాగర్ తెలిపారు.

# ఏజెన్సీ ఏరియాలో కల్లుగీత సొసైటీలను పునరుద్ధరించాలి...

**బెల్టు షాపులను తక్షణమే తొలగించాలి**

**ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు గారికి కల్లుగీత కార్మిక సంఘం వినతి**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 21:**

ఏజెన్సీ ఏరియాలో కల్లుగీత వృత్తి చేస్తున్న గీత కార్మికుల సొసైటీలను పునరుద్ధరించి వారికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్టు షాపులను తక్షణమే తొలగించాలని కోరుతూ 16 అంశాలతో కూడిన మెమోరాండం ఈరోజు ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు గారికి హైదరాబాదులోని వారి నివాసంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యం.వి.రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు మరియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు వి వెంకట నరసయ్య, హైదరాబాద్ అధ్యక్షులు ఎం కృష్ణ స్వామి గౌడ్ ,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బోయపల్లి సుధాకర్ గౌడ్ అందజేశారు.

తరతరాల నుండి ఏజెన్సీ ఏరియాలోని గ్రామాలలో గీత వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్న కల్లుగీత కార్మికులు తమ సొసైటీలను రద్దు చేయడంతో ఉపాధి కోల్పోయారు. ప్రభుత్వం వృత్తిదారులకు ఇచ్చే సంక్షేమ పథకాలు వీరికి వర్తించడం లేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్షంలో



ఉన్నప్పుడు అసెంబ్లీలో ఈ విషయం ప్రస్తావించారు. అందుకని ప్రభుత్వం వెంటనే స్పందించి రద్దు చేసిన సొసైటీలను పునరుద్ధరించాలి. సంక్షేమ పథకాలు వారికి వర్తింపజేయాలి.

గ్రామాలలో బెల్ట్ షాపులు విపరీతంగా పెట్టడం వలన లిక్కర్ తో ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తినడం, ఆర్థికంగా కృంగిపోవడం జరుగుతుంది. కల్లు అమ్మకాలు పడిపోతున్నాయి. అందుకని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా బెల్టు షాపులను పూర్తిగా తొలగించాలని ప్రకృతి పానీయం కల్లు ను ప్రోత్సహించాలని వారు



మంత్రిగారిని కోరారు. ప్రతి సొసైటీకి చెట్ల పెంపకానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జీవో అమలు చేయాలి లేదా కొనివ్వాలని, టిడిపి ప్రభుత్వం హయాంలో ఇచ్చిన 439 సొసైటీల భూములకు పెన్సింగ్ చేయించి తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలని కోరడం జరిగింది. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం పై అంశాలు కచ్చితంగా అమలు చేస్తామన్నారు. చెట్ల పెంపకానికి సొసైటీ కి 5 ఎకరాలు భూమి ఇవ్వాలని ఉన్న 560 జీవో అమలు ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు త్వరలో సంఘం రాష్ట్ర నాయకత్వంతో భేటీ అయి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎన్నారై యాదవ సంఘం ప్రతినిధి ఆబోతు మధు యాదవ్

**దావోస్ వెలుతురు జనవరి జనవరి 21:**

తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులే దిశగా దావోస్ లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (WEF) నిర్వహించిన ఫోరంలో పాల్గొని ప్రపంచ దేశాలను ఆకర్షించే విధంగా కృషి చేసి లండన్ విచ్చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం

రాష్ట్ర ప్రభుత్వం యాదవ-కురుమ సోదరుల కోసము గొర్రెల పంపిణి పథకము వెంటనె ప్రారంభించాలి, అలాగే మంత్రి వర్గములో యాదవులకు స్థానం కలిపించాలని కోరడము జరిగింది

గత ప్రభుత్వం ప్రారంబించిన గొర్రెల పంపిణి పథకము ప్రభుత్వము వెంటనే కొనసాగించాలి గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో సుమారుగా “80,000” మంది యాదవ సోదరులు ఒక్కరు 43750/- రూ ప్రభుత్వానికి డీడీ ల రూపములో రాష్ట్ర వ్యాప్తముగా యాదవ -కురుమ సోదరులు చెల్లించినారు ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హమీని వెంటనే అమలు చేయాలని అర్హులైన యాదవ కురుమ సోదరులందరికి గొర్రెల యూనిట్లని పంపిణి చేయాలని ముఖ్యమంత్రికి సవినయంగా విజ్ఞప్తి చేసిన్నాము . అలాగే హైదరాబాద్ పట్టణంలోని నివసిస్తున్న యాదవ సోదరులకి గేదెలు కానీ ఆవులు పథకం ప్రభుత్వం ప్రవేశ పెట్టాలని కోరడము జరిగింది

పశుసంవర్ధక శాఖ తమరి వద్దనే ఉన్నది కావున వెంటనే అధికారులకు అదేశాలు జారిచేయాలని కోరడము జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 35 లక్షల మంది యాదవ సామాజిక వర్గం జనాభా కలిగి ఉన్నారు కావున యాదవ సోదరులకు ప్రభుత్వములో ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్ పదవులను ఇవ్వాలని కోరడము జరిగింది. ముఖ్యమంత్రి గారు పరిశీలిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంబీ బాలసుబ్రమణ్య తేజ యాదవ్ ,వరుణ్ యాదవ్,వర్ష యాదవ్ ,మహేష్ యాదవ్,అఖిల్ యాదవ్‌లు పాల్గొన్నారు.



# నేడే అయోధ్య రాముడి విగ్రహ ప్రాణ : ప్రతిష్ట మహొత్సవం

**ముస్తాబైన కరీంనగర్ మహా శక్తి ఆలయం**

**మహాశక్తి ఆలయం వద్దకు తరలిరానున్న రామదండు**

**22న సాయంత్రం 6 గంటలకు తెలంగాణ చౌక్ వద్ద సంబురాలు**

**అమ్మవారి ఆలయం వద్ద ఆకట్టుకుంటున్న అయోధ్య రామాలయ సైతక శిల్పం**

**ఈరోజు ప్రతి ఇంటా 5 జ్యోతులు వెలిగించండి**

**ప్రతి ఒక్కరూ దీపావళి జరుపుకోవాలి**

**ఆలయాలకు వచ్చే భక్తులను నిబంధనల పేరుతో ఇబ్బంది పెట్టొద్దు**

**కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి బండి సంజయ్ విజప్తి**

**కరీంనగర్ వెలుతురు జనవరి 21:**

ఐదు శతాబ్దాల కల నెరవేరబోతోంది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. మరికొద్ది గంటల్లోనే జన్మభూమిలో రామయ్య కొలువుదీరబోతున్నాడు. 150కిపైగా దేశాల్లో నివసిస్తున్న హిందూ బంధువులంతా అయోధ్యలో మరికొద్ది గంటల్లో జరగబోయే శ్రీరామచంద్రుడి విగ్రహ ప్రాణ: ప్రతిష్ట కార్యక్రమ మహొత్సవాన్ని వీక్షించేందుకు బిలియన్ కన్నులతో ఆసక్తితో ఎదురు చూస్తున్నరు. ఆ క్షణం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కరీంనగర్ హిందూ బంధువులంతా మరి కొద్ది గంటల్లో తరలివచ్చేందుకు నగరంలోని చైతన్యపురి మహాశక్తి ఆలయం వేదిక కాబోతోంది. ఈరోజు సాయంత్రం 5 గంటలకు జిల్లాలోని యావత హిందూ భక్తులంతా మహాశక్తి ఆయలం వద్దకు రాబోతున్నారు. రామదండుకు కన్నుల పండుగ చేసేందుకు మహాశక్తి ఆలయ నిర్వాహకులు అమ్మవారి ఆలయం వద్దే సైతిక (ఇసుకతో నిర్మించిన) అయోధ్య రామాలయాన్ని ఏర్పాటు చేశారు. అంతేగాకుండా విద్యుత్ దీపాలతో మహాశక్తి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.

మరోవైపు జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు విద్యారణ్య భారతి స్వామి దివ్య ఆశీస్సులతో సోమ వారం ఉదయం 9 గంటలకు రామనామ సంకీర్తన, శ్రీ రామరక్షా



స్తోత్రం, హనుమాన్ చాలీసా పారాయణం, సీతారామచంద్రస్వామి అభిషేకం, మన్యు సూక్త హోమం - పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కరీంనగర్‌కు చెందిన సైతక శిల్ప కళాకారుడు ) ఆకుల వెంకటేష్ మహాశక్తి ఆలయం వద్ద ఎలాంటి రసాయనాలు ఉపయో గించకుండా 10 అడుగుల ఎత్తు, 15 అడుగుల వెడల్పుతో ఇసు కతో అయోధ్య రామమందిరాన్ని రూపొందించారు. నేటి (22న) సాయంత్రం నుండి భక్తులు తిలకించడానికి సైకిత రామాలయాన్ని రూపొందించారు. అనంతరం మంగళవారం నుంచి సైకిత అయోధ్య రామాలయ రూపకల్పనకు వినియోగించిన ఇసుకను భక్తులకు వితరణ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ నేపథ్యంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ స్పందిస్తూ హిందూ బంధువులంతా భవ్యమైన దివ్యమైన అయోధ్య రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఈరోజు (జనవరి 22న) సాయంత్రం తమ తమ ఇండ్లల్లో ఐదు రామ జ్యోతులు వెలిగించాలని పిలుపునిచ్చారు. శతాబ్దాల కల నెరవేరబోతున్న శుభ ఘడియలు ఆసన్నమైనందున హిందూ బంధువులంతా రేపు శ్రీరామచంద్రుడి విగ్రహ ప్రాణ ప్రతిష్టను వీక్షిస్తూ దీపావళి సంబురాలు జరుపుకోవాలి.

ఈ మహా పర్వదినం వేళ పెద్ద ఎత్తున ప్రజలు ఆలయాలను



సందర్శించుకునేందుకు హిందూ బంధువులంతా సంసిద్ధమైనందున ప్రభుత్వం కరెంట్, తాగునీటితోపాటు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. నిబంధనల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని ప్రభుత్వానికి విజప్తి చేశారు.

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని హిందూ బంధువులంతా రేపు సాయంత్రం కరీంనగర్ చైతన్యపురి మహాశక్తి అమ్మవారి ఆలయం వద్దకు రావాలని కోరారు. అక్కడ రూపొందించిన అయోధ్య రామాలయ సైకిత ఆలయాన్ని సందర్శించుకున్న అనంతరం నేరుగా తెలంగాణ చౌక్ కు తరలివచ్చి టపాసులు కాల్చి సంబురాలు చేసుకోవాలని కోరారు. అంతేగాకుండా కరీంనగర్ సహా హిందూ బంధువులంతా రేపు (సోమవారం) సాయంత్రం 6 గంటలకు ఒక్కొక్కరు తమ తమ ఇండ్లలో 5 రామ జ్యోతులను వెలుగించాలని పిలుపునిచ్చారు.

# దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా..

**కట్టేస్తుండ్రు... అమ్మేస్తుండ్రు...**

**సహకరిస్తున్న రెవిన్యూ అధికారులు**

**జగద్గిరిగుట్ట వెలుతురు:** కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ పరిధిలోని జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప సర్వే నెంబర్ 348/1 లోని సంస్కృతి స్కూల్ సమీపంలో కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూములను రెండు ప్లాట్ లాగా విభజించి రాత్రికి రాత్రే రెండు రూములు వేసి దర్జాగా కబ్జా చేస్తున్నారు. అంతటితో ఆగకుండా ఒక్కొక్క రూమ్ కి 12 లక్షల నుండి 15 లక్షల వరకు అక్రమంగా కబ్జాదారులు విక్రయి స్తున్నారు.

ఈ కబ్జాల వెనుక మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హస్తం ఉందని స్థానిక ప్రజలు ఆరోపిస్తు న్నారు. స్థానిక ప్రజలు ఫిర్యాదు ఇవ్వడంతో రెవిన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్ఏ లు వెళ్ళి అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించకుండా రూముల కిటికీలు లేదా గుమ్మాలు తొలగించి కబ్జాదారులకు సహకరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించే రెవెన్యూ అధికారులే కబ్జాదారులకు సహకరిస్తూ లక్షల దండుకుంటున్నారని ప్రజల్లో ఆరోపణలు వస్తున్నాయి.చేతులు తడపగానే ఖాళీ కిటికీలు తొలగించి అక్రమ నిర్మాణాలు



కాపాడుతున్న రెవిన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్ఏ దుర్గేష్ లను వెంటనే సస్పెండ్ చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.






**తుళ్ళ వసంత నర్సింహా గౌడ్** - తుర్కయంజాల్ మున్సిపాలిటి, బిజెపి అధ్యక్షులు
రంగారెడ్డి జిల్లా బిజెపి మహిళ మోర్చ ఉప అధ్యక్షురాలు

GeneralNEWS
జనరల్ న్యూస్
సోమవారం
22, జనవరి 2024

# రామ జన్మభూమిలో రామ మందిరం

తరతరాలుగా హిందువులు ఎదురుచూస్తున్న సుదినం ఈ రోజు. శతాబ్దాలుగా కోట్లాదిమంది భారతీయులు ఎదురుచూస్తున్న ఆశలకు ప్రతిరూపం రామయ్య భవ్య దివ్య మందిరం. దృఢ నిశ్చయంతో సాగిన రథయాత్ర కర సేవకుల సాహసోపేత త్యాగనిరతితో వందలాది సంవత్సరాల తర్వాత పురుడుపోసుకున్న ఆశలకు నిలువెత్తు రూపం నేటి రామయ్య ప్రాణ ప్రతిష్ట. మతోన్మాదులు వలసవాదుల కుట్రలకు వందల సంవత్సరాల క్రితం కుప్పకూలిన భారతీయుల ఆధ్యాత్మిక ఆత్మ నేడు సగర్వంగా రెపరెపలాడబోతుంది. అయోధ్య రామ మందిరం కేవలం ఓ ప్రార్ధన మందిరం మాత్రమే కాదు, భారతదేశ కీర్తిని సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచం నల దిక్కులా చాటే వజ్రాయుధం.


రామరాజ్యం అనేది సుపరిపాలనకు సంకేతం. ప్రధాని మోదీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఈ సుపరిపాలననే అందిస్తున్నది. భారతదేశ ఆత్మ తెలుసు కనుకనే అభివృద్ధితో సమానంగా ఆధ్యాత్మికతకు విలువ ఇస్తున్నారు మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు. సనాతన ధర్మానికి, సంస్కారానికి, పితృవాక్య పరిపాలనకు, శిష్టరక్షణకు, దుష్టశిక్షణకు పేరొందిన శ్రీరాముడు మన దేశంలో అనాదిగా నెలకొన్న విలువలకు ప్రతీక. ఆ విలువలు సార్వత్రికమైనవి, శాశ్వతమైనవి. రాముడు ఒక అదర్శవంతమైన రాజు. ఉన్నత మానవ లక్షణాల సమ్మేళనం. ప్రతి హిందువు వారివారి ఇంట్లో పూజించే ఇష్టదైవం శ్రీరాముడు. భారత జాతీయ జీవనంలో రఘురాముడికి, రామాయణానికి ఉన్న ప్రాధాన్యం అపారమైనది. రామాయణం కొన్ని శతాబ్దాలుగా భారతీయుల సాంస్కృతిక వైభవాన్ని ప్రభావితం చేస్తోంది. ఆదర్శపురుషోత్తముడు శ్రీరాముడు ఉన్నత మానవ లక్షణాల సమ్మేళనం. రామరాజ్యం సుపరిపాలనకు ప్రతిరూపం. అదే స్పూరితో ముందుకు సాగుతోంది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం. అలాంటి శ్రీరాముడి చరిత్రాత్మక మందిరం 550 ఏళ్ళ నిరీక్షణ తర్వాత ప్రాణ ప్రతిష్ట జరగడం ప్రతి భారతీయుడి మేను భక్తితో పులకరిస్తోందనడంలో అతిశయోక్తి లేదు. ప్రధాని మోదీ పిలుపునిచ్చినట్లుగా జనవరి 22న ప్రతి భారతీయుడి ఇల్లూ శ్రీరామ జ్యోతి దీపకాంతులతో దీపావళి రోజు మాదిరి శోభాయమానం కాబోతున్నాయి.

అయోధ్య రామ మందిరం శతాబ్దాలుగా భారతీయ సంస్కృతిపై వలసవాదుల, ఆక్రమణ వాదుల మత చాందసవాదుల దాడులను ఎదుర్కొని నిలబడిన నా దేశ సాంస్కృతిక వైభవానికి చిహ్నం. అయోధ్య రామ మందిరం నా దేశ ప్రజాస్వామ్య, రాజ్యాంగ యుత విధానాల ఔన్నత్యానికి ప్రతీక. అయోధ్య రామ మందిరం కోట్లాదిమంది హిందువుల సనాతన ధర్మ ఉపాసకుల పరమత సహనానికి నిదర్శనం. భవ్య దివ్య అయోధ్య రామ మందిరం మన తరంలో, మనం జీవించి ఉండగా, మనం ఈ భరత నేల శ్వాస పీల్చుతుండగా ఆవిష్కృతం కావడం మన పూర్వజన్మ సుకృతం. అయోధ్య రామ మందిర నిర్మాణం కోసం సహనంతో కృషి చేసిన ధర్మ నిరతులకు, హిందూ సంస్థలకు, ప్రధాన సేవక్ నరేంద్ర మోదీ గారికి, ఆలయ నిర్మాణం కోసం దాతృత్వం చూపిన దాతలకు ప్రతి భారతీయునికి హృదయ పూర్వక నమస్సులు తెలియజేస్తున్నాను.

1990 సెప్టెంబర్ 25న సోమనాథ్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు లాల్ కృష్ణ అడ్వాణీ చేపట్టిన రథయాత్రను జెండా ఊపి ప్రారంభించింది నాడు సాధారణ నాయకుడుగా ఉన్న నరేంద్రమోదీ. ఇప్పుడు ఆయన చేతుల మీదుగానే అయోధ్యలో రామమందిర ప్రారంభం కావడం అపూర్వం. రాజ్యాంగబద్ధంగా ...న్యాయ యుతంగా సనాతన ధర్మ వైదికులు విశ్వ జగతిలో అతిపెద్ద వేడుకకు సర్వం అంగరంగ వైభవంగా సిద్ధం చేశారు.

యుగాలు మారిన, శతాబ్దాలు గడిచిన చెక్కుచెదరకుండా నా అయోధ్య రామ్‌లల్లా ఆలయం సర్వాంగ సుందరంగా భారతీయుల ఆశల ప్రతిరూపంగా సిద్దమైంది. రామ జన్మభూమిలో అందాల రామయ్య ప్రాణ ప్రతిష్టకు జనవరి 22-2024 సాక్షీభూతంగా మారింది.

1528లో బాబర్ సేనాని మీర్‌బాకీ నేతృత్వంలో అయోధ్యపై మతోన్మాదులు దాడిచేసి, రామమందిరం ఆనవాళ్లు లోపల ఉండగానే దానిపై మసీదు నిర్మించారు. నాడు రామమందిరాన్ని కాపాడుకునేలా జరిగిన పోరాటంలో సుమారు 17,400 మంది హిందువులు మరణించారు. అయోధ్య ఉద్యమ పోరాటాల్లో ముఖ్యంగా 1990 అక్టోబర్ 30న జరిగిన మొదటి కరసేవ. భారత దేశ చరిత్రలోనే ఒక మరుపురాని ఘట్టం. 1990 సెప్టెంబర్ నెలలో నిర్వహించిన శ్రీ రామజ్యోతి కార్యక్రమం అటక్ నుంచి కటక్ వరకు, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు



భారత జాతిని సమైక్యం చేసింది. బిజెపి అగ్రనేత ఎల్.కె.అద్వానీ గారు నిర్వహించిన రథయాత్రతో బీహార్‌లో అరెస్టయి జైలుకెళ్లారు. ఆ తర్వాత నవంబర్ 2న నిరాయుధులైన కరసేవకులపై పోలీసులు జరిపిన కాల్పుల ఘటన మూడింతల జలియన్‌వాలా బాగ్ ఘటనను తలపించింది.

లౌకికవాదం, మత సంతుష్టీకరణ విధానాలతో దశాబ్ద కాలం క్రితం విశృంకల రాజకీయం చేసిన పార్టీలను ప్రజల మద్దతుతో తరిమి కొట్టిన మోడీ పాలనలో రాజ్యాంగబద్ధంగా న్యాయ సమ్మిళితంగా భారతీయుల మద్దతుతో శంకుస్థాపన చేసుకున్న భవ్య దివ్య సుందర రామ మందిరం సనాతన ధర్మ ఉపాసకుల నిత్య రామస్మరణతో నేడు తుది ఘట్టానికి చేరింది. అసాధ్యం అనుకున్న కార్యాన్ని సుసాధ్యం చేసిన మోదీ అకుంఠిత దీక్ష, వందలాది హిందూ సంస్థల సహన పూర్వక పోరాటం, నిస్వార్థ కర సేవకుల ప్రాణ త్యాగం ఈ సమయంలో స్మరించడం భావ్యం. అయోధ్యలో రామమందిరం నిర్మాణం కోసం మొదలైన ఉద్యమం దేశంలోని ప్రతి హిందువును కదిలించింది.

సాధువులు, విశ్వహిందూ పరిషత్, భారతీయ జనతా పార్టీ సహా ఇతర సంస్థలు ఇందులో నిర్మాణాత్మక పాత్ర పోషించాయి. ఎంతో మంది సాధు సన్యాసులు, అశోక్ సింఘాల్ వంటి వీహెచ్‌పీ నాయకులు, లక్షలాది కరసేవకులు, భారతీయ జనతా పార్టీ, ఆరెస్సెస్ కార్యకర్తలుఅవిశ్రాంత పోరాటం చేశారు. వేలాది మంది కరసేవకులు, హిందువులు, పోరాటయోధులు ఈ పవిత్ర భూమి కోసం ప్రాణాలు అర్పించారు.

1950 దశకంలో రామయ్యను ప్రార్థించే హక్కు కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించిన గోపాల సింగ్ విశారధ్ గారు, దర్శన భాగ్యం నోచుకోని రామయ్యను ప్రజలకు చూపించాలని పోరాడిన ఉమేష్ చంద్ర పాండే గారు సదాస్మరణీయులు. రథయాత్రను ప్రారంభించి శ్రీరామ జన్మభూమి ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేసిన అద్వాని గారు భారతదేశ ఆధ్యాత్మిక చరిత్రలో కీలక అధ్యాయాన్ని సృష్టించారు. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుండి కరసేవ ముందు జరిగిన ఉద్యమాలకు బాటలు వేసిన బైరాగి అభిరామ్ దాస్, దేవ్రహ బాబా, మోరోపాంట్ పింగిల్, మహంత్ వైద్యనాథ్, స్వామి వామదేవ్, శ్రీష్ చంద్ర దీక్షిత్, విష్ణు హరి దాల్మియా, దౌదయాల్ ఖన్నాలను ఎలా మరువగలం? భాగ్యనగరంలో బాలరాజ్ యాదవ్ ఆత్మ త్యాగం నుండి మొదలుకొని దేశవ్యాప్తంగా రామ మందిరం కోసం ప్రాణ త్యాగం చేసిన కర సేవకులు పుణ్య జీవులు. 20 ఏళ్ల ప్రాయంలో రామ జన్మభూమిలో రామయ్య మందిర నిర్మాణమే లక్ష్యంగా ముందుండి ప్రాణాలు అర్పించిన కొఠారి సోదరులను ఈ సందర్భంలో స్మరించడం మన కర్తవ్యం. భాగ్యనగరంలో బాలరాజ్ యాదవ్ ఆత్మ త్యాగం నుండి మొదలుకొని దేశవ్యాప్తంగా రామ మందిరం కోసం ప్రాణ సమర్పణ చేసిన కర సేవకులు పుణ్య జీవులు.

భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో నిలబెట్టాలంటే సంక్షేమం, సమ్మిళిత అభివృద్ధితో పాటు భారతదేశ సాంస్కృతిక, వైదిక, ఆధ్యాత్మిక వైభవ పరంపరను నిలువెత్తుగా సగర్వంగా నిలబెట్టి భావితరాలకు వెలకట్టలేని అస్తిత్వ ఆస్తిగా అందించాలి. భారత దేశ ఆర్థిక స్థితి గతిని ప్రభావితం చేసే ఓ మచ్చుతునక. ప్రపంచంలోనే ప్రాచీనమైన సాంస్కృతిక చరిత్ర గల భారతదేశము తన చరిత్రను ఎగురుతున్న రామ ధ్వజం రూపంలో విశ్వవ్యాప్తి చేసే ఓ బృహత్ సందర్భంశ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట. దేశంలో మెజారిటీ ప్రజలు రామ మందిర నిర్మాణాన్ని, ప్రాణ ప్రతిష్టను ఆనందోత్సవాలతో ఆహ్వానిస్తుంటే కుంచిత, సంకుచిత వ్యక్తులు, వ్యవస్థలు ఈ సందర్భాన్ని కూడా రాజకీయ కోణంలోనే చూస్తూ అసంధర్భ ప్రకటనలు చేయడం వారి బానిస మనస్తత్వానికి నిదర్శనం. నేడు కోట్లాది మంది హిందువుల ఆకాంక్షలను ప్రధాని మోదీ గారు నెరవేరుస్తున్నారు. మోదీ గారి సాహసోపేతమైన, సమర్థవంతమైన నాయకత్వానికి రామయ్య భవ్య రామ మందిరం ఓ మకుటం లేని వజ్ర కిరీటం. అయోధ్య రామయ్య రామ మందిర ప్రాణ ప్రతిష్టతో ఈ భరత నేల వైభవం మరింత విస్తరించి వికసించడం తథ్యం. రామ నామం... రామబాణం... రామాలయం మన భారత అస్తిత్వ ప్రతిరూపం. స్వచ్ఛతను పురమాయించుకొని దేశవ్యాప్తంగా మన తీర్థ క్షేత్రాలు రామయ్య ఆగమనానికి స్వాగతం పలుకుతుంటే ప్రతి ఇంటిపై కాషాయపు ధ్వజం, ప్రతి గుండెలో శ్రీ రామరూపం సగర్వంగా నింపుకొని ఎలుగెత్తి నిలదీద్దాం జైశ్రీరామ్.. జై జై శ్రీరామ్ అని...



**- బండారు విజయలక్ష్మి**
బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి





## అయోధ్య రామమందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఆధ్యాత్మికంగా మారిన కూకట్‌పల్లి పురవీధులు...


### భక్తి పారవశ్యంతో నృత్యాలు చేస్తూ ఆడి పాడిన వడ్డేపల్లి...

**కూకట్‌పల్లి, వెలుతురు:** కూకట్‌పల్లి నియోజక వర్గంలోని కూకట్‌పల్లి డివిజన్‌లో గల రామాలయం నుండి శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర సంచాలన సమితి కూకట్ పల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని శ్రీరాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో హిందూ బంధువులు, రామ భక్తులు పాల్గొన్నారు. రామాలయం నుండి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ కూకట్ పల్లి పురవీధుల నుండి బాలాజీ నగర్, కేపీహెచ్.బీ కాలనీ, భాగ్యానగర్ కాలనీ, వివేకానంద నగర్ కాలనీల గుండా తిరుగుతూ రామాలయం చేరుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతు 500 సంవత్సరాలనుండి ఎదురుచూసిన హిందువుల కల రేపటితో నెరవేరుతుందని అన్నారు. ఈ ర్యాలీతో హిందువుల ఐక్యత మరోమారు ఋజువైందని అన్నారు. ఈ ర్యాలీనీ అనేక మంది హారతులతో స్వాగతం పలికారని అన్నారు. రేపు ప్రతి ఒక్కరూ రాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించాలని, సాయంత్రం దీపాలు వెలిగించాలని అన్నారు. ముందుగా అయోధ్య బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమ శుభాకాంక్షలు తెలిపారు.

జై శ్రీరాం, జై హనుమాన్, రామ లక్ష్మణ జానకి జై భోలో హనుమానికి అంటూ నినాదాలతో కూకట్‌పల్లి మారుమ్రోగింది. ఈ ర్యాలీలో వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు నృత్యాలు అలరిం చాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హిందూ బంధువులు, రామ భక్తులు పాల్గొన్నారు.

## ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించిన వినిత వేద హాస్పిటల్


**వెలుతురు న్యూస్ తలకొండపల్లి మండలం:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. మారుమూల గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ప్రజలందరికీ పిలుపునిచ్చారు. ఆదివారం గ్రామంలో 85% పైగా గ్రామస్తులు అందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ గారు మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలతో బాధపడుతున్న గ్రామస్తులందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం శుభ పరిణామం అని వినితి వేద రావిసి లిమిటెడ్ వారి ఉచిత వైద్య సేవలను ఆయన మరోసారి గుర్తుచేస్తూ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినతి వేద హాస్పిటల్ డాక్టర్స్ మరియు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.












Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com